

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం, 18 జులై 2025

8 పేజీలు


### ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో

# ఎమ్ఎస్ఎంఇ పార్కులు




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎంఎస్ఎస్ఈ పార్కులు, స్వర్ణ ఆంధ్ర,పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, స్వర్ణఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్లోని విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓవి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె.విజయానంద్ మాట్లాడుతూ ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకుభూములను గుర్తించాలని, రోడ్లు, పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నూరుశాతం అమలు చేసి ప్రజలనుండి సానుకూల అభిప్రాయాలు కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.స్వర్ణాంధ్ర,స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో పట్టణాలు, గ్రామాలూ పరిశుభ్రం ఉండేలా చూడాలని, నిత్యా జీవితంలో ప్లాస్టిక్ వినియోగం ముఖ్యంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం కారణంగా ఆరోగ్యంపై కలిగించే దుష్ప్రభాలపై ప్రజలకు అవగాహన కలిగించి,ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన కార్యక్రమం కింద గుర్తించబడిన గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు.

**– ఎంఎస్ఎంఈ ఏర్పాటుకు చర్యలు : జిల్లా కలెక్టర్ –**ఈ సందర్భంగా జిల్లాలో తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సీఎస్ విజయానందక్‌కు తెలియజేస్తూ జిల్లాలోని

- తరువాయి 2లో..

### చిన్న వెంకన్న సేవలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రభుత్వ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయాన్ని కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సందర్శించారు. ఆయనకు ఆలయ అధికారులు పండితులు తూర్పు గాలిగోపురం వద్ద పూర్ణకుంభ స్వాగతం పలుకుగా వేద మంత్రాలతో ప్రదక్షిణలు నిర్వహించి బంగారు వాకిటన స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ నివృత్తి రావు, ఆలయ ఈవో ఎన్‌వి సత్యనారాయణమూర్తి స్వామివారి జ్ఞాపకను సమర్పించారు.

## మంత్రి రామానాయుడుతో పాటు పలువురిపై పెట్టిన కేసు కొట్టివేత



### వైసీపీ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు సత్యమే గెలిచిందన్న మంత్రి రామానాయుడు

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఆశా వర్కర్లకు న్యాయ పరంగా అండగా నిలిచిన మంత్రి నిమ్మలరామానాయుడుపై వైసిపి ప్రభుత్వ హయాం లో పోలీసులు పెట్టిన కేసును కొట్టి వేస్తూ విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి అనిత గురువారం తీర్పునిచ్చారు. ఈ కేసు కు సంబంధించిన వివరాల్లోకి వెళితే 2019 ఆగస్టులో వైసిపి ప్రభుత్వం అరెస్ట్ చేసి పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన ఆశ వర్కర్లకు న్యాయ పరంగా అండగా నిలిచిన మంత్రి రామానాయుడు తో పాటు పలువురు పార్టీ శ్రేణులుపై అక్రమ కేసులు నమోదయ్యాయి. అప్పటినుంచిమంత్రి రామానాయుడుతో పాటు కొందరు పార్టీ శ్రేణులు గత ఆరేళ్లుగా విజయవాడ ప్రత్యేక కోర్టుకు

- తరువాయి 2లో..

### జిల్లా,రాష్ట్ర రహదారుల మరమ్మతులకు

## రూ.20 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

**భీమవరం,మేజర్‌న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లాలోని రెండుప్రధానరహదారులమరమ్మత్తులకు సంబంధించి రూ.6.15 కోట్లు,ఐదురాష్ట్ర రహదారుల మరమ్మత్తుల కు సంబంధించి రూ.14.50 కోట్లు నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. వీటిలో జిల్లా ప్రధాన రహదాలకు సంబంధించి భీమవరం నియోజకవర్గంలో వాంద్రం – సీసలి రోడ్డు జీరో కిలోమీటర్ నుండి 7.4 కిలోమీటర్ వరకు రెండు కిలోమీటర్లు పరిధికి రూ.2.65 కోట్లు, ఉరదల్లపాలెం టు దువ్వ రోడ్డు జీరో కిలోమీటర్ నుండి 1.3



కిలోమీటర్ వరకు,దువ్వ నుండి ఆరుళ్ల జీరో కిలోమీటర్ నుండి 7.5 కిలోమీటర్ల వరకు మొత్తం 8.8 కిలోమీటర్ల పరిధికి రూ.3.50 కోట్లు మరమత్తులు నిమిత్తం మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర రహదారులకు సంబంధించితణుకు నియోజకవర్గంలో మార్టేరు – ప్రక్కిలంక రోడ్డు నాలుగో కిలోమీటర్ నుండి ఆరో కిలోమీటర్ వరకు, 7.4 కిలోమీటర్ నుండి 11.5 కిలోమీటర్ వరకు మొత్తం 5.90 కిలోమీటర్ల పరిధికి రూ.3 కోట్లు, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో నరసాపురం నుండి అశ్వరావుపేట రోడ్డు 59.1 కిలోమీటర్ నుండి

- తరువాయి 2లో..

## రూ.8.28 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలు నిలిపివేత

పెనుగొండ,మేజర్‌న్యూస్:సార్వ సాగుకు రైతులు సన్నద్ధమైన సమయంలో విజిలెన్స్, వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ బృంద అధికారులు గురువారం పెనుగొండ మండలంలో వివిధ ఎరువులు, పురుగుమందులు, విత్తన దుకాణములను ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎరువులు, పురుగుమందుల నిల్వలు, అమ్మకాలకి సంబంధించిన రిజిస్టర్లను పత్రాలను పరిశీలించడం జరిగింది. ఎరువుల బస్తాలు నిర్దేశిత బరువు ఉన్నాయా లేదా అనేది కూడా పరిశీలించడం జరిగింది.సరైన పత్రాలు లేని రూ.8.28లక్షల విలువ గల ఎరువులకు అమ్మకాలను నిలిపివేశారు.

తనిఖీ బృందం అధికారులు మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందుల డీలర్లు అందరూ ఎప్పటికప్పుడు రికార్డులు,నిల్వలు సరిగ్గా ఉండెలా చూసుకోవాలని లేనిచో చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఇన్ఫోర్స్మెంట్ అధికారి ఐ.గోపాలకృష్ణ, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.బులి బాబు,మండల వ్యవసాయ అధికారి పి.స్పందన, జిల్లా వ్యవసాయ అధికారి ఆఫీస్ టెక్నికల్ ఏవో కృష్ణ కాంత్ పాల్గొన్నారు.



# మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు,మానసిక వికాసంపై వర్క్ షాప్



**ఏలూరు,మేజర్ న్యూస్** : జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో 'మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, మానసిక వికాసం, లైఫ్ స్టైల్ స్కిల్స్ ,మహిళలు ఉద్యోగ నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లు ,స్ట్రెస్ మేనేజ్మెంట్" అనే అంశాలపై ఒకరోజు అవగాహన వర్క్‌షాప్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిపుణులు సునీత రాకేష్ కోరపాటి ప్రధాన వక్తలుగా హాజరై పాల్గొన్న వారికి వివరమైన అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్రరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలపై మహిళా ఉద్యోగులపై ప్రాధాన్యతతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. మహిళా ఉద్యోగులు ఉద్యోగ నిర్వహణలో ఎటువంటి మానసిక ఒత్తిడికి లోనవకుండ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సదరు కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మేనేజ్మెంట్ లైఫ్ స్కిల్స్ ఫ్యామిలీ మేనేజ్మెంట్ అనే అంశాలలో మహిళా ఉద్యోగులు పోలీస్ స్టేషన్లో ఉద్యోగ నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను అధిరోహించాలంటే పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల ప్రతి ఒక్కరూ మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఎదుటివారి యొక్క సమస్య పట్ల ఇంపితితో మాట్లాడగలిగితే సదరు సమస్యపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఫిర్యాదిదారులు 50శాతం పోలీసు వారిపై నమ్మకాన్ని ఏర్పర్చుకోగలుగుతారని వృద్ధులు మహిళలు బాలికల విచారణలో మహిళా సిబ్బందితోనే మాట్లాడాలని సూచించారు. ఈ వర్క్ షాప్ లో పోలీసు అధికారులు,కానిస్టేబుళ్లు వివిధ స్థాయిలు నుండి మహిళా సిబ్బంది, అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

- ఉదయం 8 నుంచి 2 గంటల వరకు
- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ వెల్లడి

జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: 33/11కేవీ సబ్ స్టేషన్,లైన్ మరమ్మతుల నిమిత్తం ఉ.8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కుక్కునూరు మండలం, వేలేరుపాడు మండలం పరిదిలో గల అన్ని గ్రామములు, జీలుగుమిల్లి మండలంలో జీలుగుమిల్లి, రాచన్నగూడెం, పి. నారాయణపురం సబ్ స్టేషన్ల పరిధిలో గల గ్రామములకు విద్యుత్ సరఫరా నిలిపివేయన న్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. కావున ఆయా గ్రామముల పరిధిలో గల విద్యుత్వినియో గదారులందరు గమనించిసహకరించవలసిందిగా కోరారు.

## అక్రమ వ్యాపారాలు నిర్మూలించే దిశగా తగు చర్యలు

**ఏలూరు,మేజర్‌న్యూస్** : అక్రమ వ్యాపార కార్యకలాపాలను నిర్మూలించేందుకు వాణిజ్య పన్నుల శాఖకు ప్రజలు సహకరించాలని జిల్లా వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ డా.బి.అర్జున్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా వాట్సాప్ ఫోన్ నెంబర్ 8712631283 నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారని, కనుక ప్రజలు, వ్యాపారస్తులు ,వర్తక సంఘాలు తమకు తెలిసిన, తమ దృష్టికి వచ్చిన అక్రమ వ్యాపార కార్యకలాపాల వివరాలను 8712631283 వాట్సాప్ నెంబర్‌కు తెలియజేయాలని,వాటిపై తగు చర్యలు తీసుకుంటామని డా.అర్జున్ రెడ్డి తెలియజేసారు.

## ఐవిఆర్ఎస్ కాల్స్‌పై పంచాయతీలలో అవగాహన కల్పించాలి

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : గ్రామ పంచాయతీలలో పారిశు ద్యంలో భాగంగా ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ప్రగతి విషయంపై పంచాయతీరాజ్ కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సూచనల మేరకు పెద్దాపురం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఓ డి.శ్రీలలిత మరియు డిప్యూటీ ఎంపిడిఓ జి.వి.శేఖర్‌రెడ్డిలు గురువారం మండల పరిషత్ కార్యాలయం నందు ఐవిఆర్ఎస్ ఫీడ్‌బాక్ ప్రగతి పెంపొందుటకై చేపట్టవలసిన శానిటేషన్ కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామ జనాభాకు సరిపడా విధంగా క్లాప్ మిత్రల నియమకం, రిక్షాలు, యంత్రాల పనితీరుపై చర్చించారు. అనంతరం బంగారు కుటుంబాల దత్తత స్వీకరణ మార్గదర్శకాలపై తెలపడం జరిగింది.

## వెంకన్న సన్నిధిలో బోడె రామచంద్ర యాదవ్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారిని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ గురువారం వాడపల్లి వచ్చిన ఆయనకు దేవస్థానం సిబ్బంది స్వాగతం పలికారు. రామచంద్ర యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి స్వామివారి చిత్రపటం అందించారు.

# పారిశుధ్యం మెరుగుదల కోసం అధునాతన పరికరాలు






**– ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య,మేయర్ నూర్జహాన్ పెదబాబు**

**ఏలూరు,మేజర్ న్యూస్** : నగరంలో పెరుగుతున్న జనాభా,పెరుగుతున్న ఏరియా దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్ సంబంధించి అధునాతన పరికరాలను సమకూర్చుతున్నామని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు,మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు 46 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన చైన్ జెసిబిని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య,మేయర్ నూర్జహాన్ పెదబాబు గురువారం ఉదయం వెహికల్ షెడ్ లో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణయ్య మాట్లాడుతూ ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నాం అన్నారు.అందులోభాగంగా చైన్ జెసిబి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గతంలో ఉన్న జెసిబి,ట్రాక్టర్లు,మినీ కాంపాక్టర్లు,కొన్ని పరికరాలు పూర్తిగా పాడైపోయి మూలాన పెట్టేసారణి కో–ఆప్షన్స్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగావాటిని ఎమ్మెల్యే పరిశీలించారు. నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ నూతనంగా కొనుగోలు చేసిన చైన్ జెసిబి నగరపాలక సంస్థలో శానిటేషన్ పనులకు చాలా ఉపయోగమన్నారు.శాసనసభ్యులు బడేటి చంటి సహకారంతో ఇప్పటికే ఏలూరు నగరపాలక సంస్థలో శానిటేషన్ ప్రక్షాళన మొదలైంది అన్నారు.15వ ఆర్థిక సంఘం నిధులు సుమారుగా 3 కోట్ల రూపాయలతో 9– ట్రాక్టర్లు, మినికాంపాక్టర్, డంపర్ బీన్స్,పుష్ కార్ట్స్ మొదలగునవి కొనుగోలు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,కమిషనర్ ఏ.భాను ప్రతాప్,మాజీ డిప్యూటీ మేయర్,కో–ఆప్షన్ సభ్యులుచోడే వెంకటరత్నం, కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు,జిన్నూరు కనక నరసింహారావు,దేవరకొండ శ్రీనివాసరావు, కర్రీ శ్రీనివాసరావు,బత్తిన విజయ్ కుమార్,పాము శ్యామ్యూల్,ఈదుపల్లి పవన్,ఉత్సల సుజాత సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్ఎస్ఎంఇ పార్కులు

మొదటిపేజి తరువాయి

ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ ఏర్పాటుకు చర్యలుతీసుకుంటున్నామన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో జిల్లాలోని కొన్ని గ్రామాల పనులలో స్థానిక అవసరాల ననుసరించి కొన్ని పనులు మార్పులు చేసి ప్రతిపాదనలు రూపొందించామని, వాటిని త్వరితగతిన పూర్తిచేస్తా_మన్నారు.

జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,డిఆర్‌ఓ వి.విశ్వేశ్వర రావు, జిల్లాపరిషత్ సీఈఓ శ్రీహరి, డిఆర్డిఏ పీడీ విజయరాజు, సిపిఓ వాసుదేవరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ బాబ్జి,డిపిఓ కె.అనురాధ, ఆర్‌డబ్ల్యూ ఎస్,ట్రాన్స్కో ఎస్ఈలు త్రినాధ్ బాబు,సాల్మన్ రాజు, పరిశ్రమల అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## మంత్రి రామానాయుడుతో పాటు పలువురిపై పెట్టిన కేసు కొట్టివేత

మొదటిపేజి తరువాయి

హాజరవుతున్నారు. పలు వాయిదాలఅనంతరం గురువారం తీర్పు వెలువడింది.

ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ సత్యం, న్యాయమే గెలిచిందన్నా రు. ఆనాడు పోలీసులు అన్యాయంగా కేసులు నమోదు చేశారన్నారు. తొలిసారి 2014లో, రెండోసారి 2019లో ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో ఎన్నికల కమిషన్‌కు నాపై ఒక్క ఎఫ్ఐ ఆర్, కేసు కూడా లేవని ఎన్నికల అఫిడవిట్ దాఖలు చేశానన్నారు. మూడోసారి 2024లో మాత్రం నాపై 25 కేసులు నమోదైనట్లుగా అఫిడవిట్ దాఖలు చేయాల్సి వచ్చింది అన్నారు.

జగన్ ఐదేళ్ల పాలన కక్షలు, కేసులు, వేధింపులతో సాగిందనడానికి నాపై నమోదైన 25 అక్రమ కేసులే నిదర్శనం అన్నారు. సత్యమేవ జయతే ను నమ్ముకుని పనిచేస్తున్న పార్టీ మాదని, చివరకు సత్యమే గెలుస్తుందని మరోసారి రుజువైందని మంత్రి రామానాయుడు చెప్పారు.

## జిల్లా,రాష్ట్ర రహదారుల మరమ్మతులకు రూ.20 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

62వ కిలోమీటర్ల వరకు 2.90 కిలోమీటర్ల పరిధికి రూ.2.50 కోట్లు, పాలకొల్లు నియోజకవర్గంలోపాలకొల్లు టుదొడ్డిపట్లరోడ్డు జీరో కిలోమీటర్ నుండి 11.6 కిలోమీటర్ వరకు మొత్తం11.60 కిలోమీటర్ల పరిధికి రూ.5 కోట్లు, ఆచంట నియోజకవర్గంలో పెనుమంత్ర టు వీరవాసరం రోడ్డు జీరో కిలోమీటర్ నుండి 4.3 కిలోమీటర్ పరిధిలో మొత్తం 4.30 కిలోమీటర్లకు రూ.2.50 కోట్లు, పాలకొల్లు టు ఆచంట రోడ్డు 0.3 కిలోమీటర్ నుండి 5.6 కిలోమీటర్ వరకు మొత్తం 1.50 కిలోమీటర్ల పరిధికి రూ.1.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

త్వరలో టెండర్లు పిలిచి రోడ్డు మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నేడు శాంతినగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్ న్యూస్** : ఈ నెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంట వరకు శాంతినగర్ సబ్ స్టేషన్ పరిధి లోని 11 కెవి విఐపి ఫీడరు 11 కెవి ఫిరంగుల దిబ్బ ఫీడరు ,11 కెవి కెఎస్ఆర్ తోట ఫీడర్ ,11 కెవి శాంతినగర్ ఫీడర్‌లకు వార్షిక మరమ్మతుల నిమిత్తం కరెంట్ నిలిపివేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల శాంతినగర్,సి ఆర్ ఆర్ కాలేజీ, పిరంగాల దిబ్బ, కట్ట సుబ్బారావు తోట ,జేవియర్ నగర్, శాతవాహననగర్ ప్రాంతాలకు కరెంట్ అంతరాయం ఏర్పడుతుంది. కనుక ప్రజలు సహకరించాలని కోరారు.

# క్రిస్టియన్ జేఏసీ కమిటీ నియోజకవర్గం అధ్యక్షులుగా బరగడ ఎజ్రా శాస్త్రి ఏకగ్రీవ ఎన్నిక





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** క్రిస్టియన్ జేఏసీ పోలవరం నియోజక వర్గకమిటీ నూతన అధ్యక్షులుగా బ్రదర్ బరగడ ఎజ్రాశాస్త్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జీలుగుమిల్లిలోని గ్రేస్ మందిర్ లోపోలవరం నియోజకవర్గం ఏడు మండలాల పాస్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐక్య పాస్టర్ లందరూ ఏకగ్రీవంగా గ్రేస్‌మందిర్ వ్యవస్థాపకులు బరగడ ఎజ్రా శాస్త్రిని నూతన అధ్యక్షులుగా, కార్యదర్శిగా నిరీక్షణ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షులుగా డా.ఎం దేవ సహాయం, రెవ.ఏ డానియల్, రెవ కే భరత్, చైర్మన్‌లుగా రెవ.సిహెచ్ స్టీఫెన్,డా.ఏ డేవిడ్‌రాజు, కోశాధికారిగా రెవ.టి పాల్, జాయింట్ ట్రెజరర్ రెవ.బిజయరాజు, జాయింట్ సెక్రెటరీ రెవ.టి జాన్ విల్సన్ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు బ్రదర్ బరగడ ఎజ్రాశాస్త్రి, నిరీక్షణ రావులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్రిష్టియన్ల పై దేశవ్యాప్తంగా దాడులు జరగడం విచారకర మన్నారు. విభిన్న మతాలు జాతులు వర్గాలు కలిగిన భారతదేశంలో మతసామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అన్ని మతాలకు ఉంటుందని గుర్తు చేశారు. రాజ్యాంగంలో పొందుపరిచిన మైనారిటీల హక్కుల సాధన కోసం సమిష్టిగా కృషి చేయాలని, బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. నియోజకవర్గ పాస్టర్లు, విశ్వాసులు జీసస్ చూపిన ప్రేమ మార్గంలో ప్రయాణిస్తూ ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పడిన ఈ సంఘాన్ని జిల్లాస్థాయిలో ఒక బలమైన సంఘంగా రూపుదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్లు సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

# అర్బన్ రీ సర్వే ఆర్ఓఆర్ రికార్డు ఫైనల్ చెయ్యండి

**- మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు**





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పైలెట్ ప్రాజెక్టుగా భూములు రీ సర్వే చేశారు. ప్రభుత్వం సరైన రికార్డులు అర్బన్ లాండ్స్ రికార్డులు ఆన్ లైన్ చేసి ప్రజలకు రికార్డ్ ఆఫ్ రైట్ అందించాలని తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ అధికారులు బెలన్స్ రికార్డు అప్డేట్ చేసి వెబ్ సైట్ లో ఆగస్టు 2కి ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. దీనిపై పట్టణ సర్వేయర్ రౌతు రామకృష్ణ , ప్లానింగ్ సెక్రటరీ డి.సత్యనారాయణ శిక్షణ ఇచ్చారు . తహశీల్దార్ తాడేపల్లిగూడెం మాట్లాడుతూ రికార్డు స్థాయిలో తప్పులు లేకుండా చూడండి అగ్రికల్చర్ భూములు రైతులు వీఆర్వోలులు కోరిన ఎడలరైతులు రికార్డులు ఇవ్వండని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ అర్బన్ రీ సర్వే వెబ్ సైట్‌లో డేటా తప్పులు లేకుండా చేసి ప్రజలు, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని, కొత్తగా వచ్చిన రికార్డు కూడా ఫీల్డ్ లో పరిశీలించి అప్డేట్ చేసి వెబ్ సైట్‌లో పూర్తి స్థాయిలో డేటా నమోదు చెయ్యండి అన్నారు. జువ్వలపాలెం ఏరియా రైతులు వెబ్ ల్యాండ్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆన్ లైన్ త్వరగా పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం.యేసు బాబు, తాడేపల్లి గూడెం తహసిల్దార్ యం.సునీల్ కుమార్, మునిసిపల్ మేనేజర్ యం. రావి సుధాకర్, ఏసీపి జీ. సీతారాం , టౌన్ సర్వేయర్ రౌతు రామకృష్ణ, వార్డు అడ్మిన్, రెవెన్యూ, ప్లానింగ్ సెక్రటరీలు హాజరు అయ్యారు.

**అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్**

# నూతన కార్యవర్గ ఏర్పాటు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాడేపల్లిగూడెం ప్రాజెక్ట్ మొట్ట మొదటి మహాసభ తాడేపల్లిగూడెం సిఐటియు కార్యాలయంలో జె.శ్యామల అధ్యక్షతన జరిగింది.

ఈ మహాసభను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఝాన్సీ ప్రాజెక్టు కార్యదర్శి అశ్విని మాట్లాడుతూ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పైన అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనాలు 26000 ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, పని భారాన్ని తగ్గించాలని, ఫేసి యాప్‌ని రద్దు చేయాలని, బీమా సౌకర్యాన్ని కల్పించాలి, అలాగే సంక్షేమ పథకాలు అమలు చేయాలి, టిఏ బిల్లు అలాగే కరెంట్ బిల్లు అమలు చేయాలనికోరారు.

అంగన్వాడి ప్రాజెక్ట్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షురాలు జి దేనా స్వరూపరాణి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జే శ్యామాల కుమారి, కార్యదర్శి ఎండి హసీనా బేగం, కోశాధికారి ఆర్.అనురాధ,వీ కనక మహాలక్ష్మి, కమిటీ సభ్యులు 26 మందితో ఎన్నిక జరిగింది.

# ప్యానల్ న్యాయవాదులు చట్టాలపై మరింత అవగాహన పెంచుకోవాలి

**ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్**



**ఏలూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు ప్యానల్ న్యాయవాదులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా వాదించే కేసులలోని న్యాయవాదులకు వారి యొక్క విధులు మరింత నైపుణ్యం పెంచుకునుట కోసం ఈ అవగాహన సదస్సు నిర్వహించామని తెలిపారు. మారుతున్న చట్టాలు ఎప్పటి కప్పుడు వివిధ కోర్టులు ఇచ్చే తీర్పులపైన వాటి ద్వారా అనుసరించాల్సిన విధి విధానాలు పైన న్యాయవాదులకు అవగాహన కలిగించడం జరిగిందని అన్నారు. ఉచితంగా వాదించే కేసులను త్వరితగతిన పూర్తి చేయ్యాలని, ఏటువంటి అలసత్వాన్ని వహించకుండా కక్షిదారులకు న్యాయ సహాయం అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉద్దేశమని కావున ప్యానల్ న్యాయవాదులు చట్టాల పైన అవగాహన పొంది కక్షిదారులకు నాణ్యమైన న్యాయ సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.వి.యన్. మునీశ్వర రావు, ప్యానల్ లాయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ సర్వేక్షన్ గ్రామీణ బృందం తనిఖీలు





**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**జిల్లా నుంచి వచ్చిన స్వచ్ సర్వేక్షన్ గ్రామీణ బృందంమండలంలోని మార్టేరు గ్రామ పంచాయతీ పరిధిలో 9 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు.గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఏక కాలంలో ఈ తనిఖీలు చేశారు.ఎం. మధుమతి (రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్ (ఫీల్డ్)ఎం సంతోష్ కుమార్ ( డిస్ట్రిక్ట్ కన్సల్టెంట్ వెస్ట్ గోదావరి) నేతృత్వంలో గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,బసంతిదేవి జెడ్పి గర్ల్స్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రాలు, లూథరన్ చర్చ్, కమ్యూనిటీ టాయిలెట్స్,ఎస్ డబ్లయు షెడ్స్, గుణ్ణం చెర్వు పరిస రాలు, డ్రైన్ల అవుట్లెట్స్ ఉన్నాయి.ఈ తనిఖీలో పంచాయతీ కార్యదర్శి కే.సత్యనారాయణ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ సీజన్‌లో అందరూ ఆరోగ్యాలు జాగ్రత్తగా చూసుకోలి



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :**విపరీతమైన వేడి, ఆకస్మాత్తుగా చల్లగా ఉండే ఈ సీజన్‌లో అందరూ ఆరోగ్యాలు జాగ్రత్తగా చూసుకో వాలని పెనుమంట్ర పి. హెచ్.సి. వైద్య అధికారి డాక్టర్ సంతోష్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని పొలమూరు గ్రామీణ ఆరోగ్య కేంద్రం వద్ద మొబైల్ సేవలు అందించారు.సుమారు 100 మంది ఓపీలో ఆరోగ్య సేవలు పొందారు. అందరికీ సలహాలు, ఉచితంగా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎంలు సుధారాణి, లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి శ్రీనివాస్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలమూరులో రూ.12 లక్షలతో అభివృద్ధి పనులు

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**మండలంలోని ఆలమూరు గ్రామ పంచాయతీ పరిధిలో 12 లక్షల రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు సర్పంచ్ మేడపురెడ్డి వెంకట రమణ, పంచాయతీ కార్యదర్శి నేలపాటి సుధారాణి గురువారం ఇక్కడ తెలిపారు.గ్రామంలోని పెద్దబ్బాయ్ గారి వీధిలో రెండు లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం, నాలుగు లక్షల రూపాయలతో ఎస్సి ఏరియా లో డ్రైన్ రిపేర్ పనులు, మండల పరిషత్ అభివృద్ధి నిధులు నుండి ఐదు లక్షల రూపాయలతో జివిఎస్ వారి వీధిలో సిసి రోడ్డు నిర్మాణం, ఒక లక్ష రూపాయలతో పైపు లైన్ నిర్మాణం చేసినట్టు వారు వెల్లడించారు.మరికొన్ని పనులు ప్రభుత్వ ఆమోదం రాగానే ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.

## గంగానమ్మ అమ్మవారికి ఆషాడం సారె సమర్పించిన మహిళలు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై విరాజల్లుతున్న గ్రామ దేవత గంగానమ్మ అమ్మవారికి గ్రామంలోని మహిళలు పసుపు, కుంకుమ, చీర, జాకెట్, గాజులు, వివిధ రకాల స్వీట్స్ బాక్సులతో అమ్మవారికి ఆషాడం సారె సమర్పిం చారు.ముందుగా చిన్న వెంకన్న తొలిమెట్టు వద్ద నుండి ప్రారంభమై గరగ నృత్యాలతో డి జె సౌండ్ సిస్టంతో కాళికా అమ్మవారికి పసుపు, కుంకుమ, సమర్పించి గ్రామ ప్రధాన కోడలిలో తిరుగాడుచు అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సారె ను సమర్పించారు.అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు పసుపు, కుంకుమ, స్వీట్స్ పంచారు.

# ఎమ్మెల్యే 'బడేటి చంటి' వితరణ







– 400 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ రెండు జతల యూనిఫారమ్‌లు
– సొంత నిధులతో పంపిణీ చేసిన 'రాధాకృష్ణయ్య'

**ఏలూరు,మేజర్ న్యూస్ :** కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హేలాపురి చరిత్రలో ఎంతో గొప్పస్థానం ఉందనీ ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు.ఆ కీర్తిని మరింత ఇనుమడింపచేసే విధంగా విద్యార్థులు విద్యలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.కోటదిబ్బలోని జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తోన్న ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తన సొంత నిధులతో యూనిఫాం అందించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే బడేటి చంటి,నగర మేయర్ షేక్ నూర్జహాన్‌తో కలిసి యూనిఫామ్ పంపిణీ చేశారు.250 మంది విద్యార్థులు, 150 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికీ రెండు జతల యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరులో ఎంతో చరిత్ర ఉన్న కళాశాల కోటదిబ్బ జూనియర్ కళాశాల అని పేర్కొన్నారు. గతంలో ఎంతోమంది ప్రముఖులు ఇదే కళాశాలలో చదివి ఉన్నతస్థానానికి చేరుకున్నారని అన్నారు. అలాగే ప్రస్తుతం విద్యనభ్యసి స్తోన్న విద్యార్థులంతా క్రమశిక్షణతో విద్యలో రాణించీ, భవిష్యత్తులో అంతేగొప్పగా స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ఇటువంటి ఆదర్శవంతమైన సేవాకార్యక్రమాలను విద్యార్థులు భవిష్యత్తులో నిర్వహించాలని ఎమ్మెల్యే చంటి సూచించారు. నగర మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బడేటి చంటి ఎంతో స్ఫూర్తివంతమైన సేవలు అందిస్తూ వస్తున్నారన్నారు. అలాగే విద్యార్థులకు ఉపయుక్తమైన సేవలనెన్నింటినో ఆయన నిర్వహిస్తున్నారనీ, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకట రత్నం, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు బెల్లపుకొండ కిషోర్, మారం హనుమంతరావు, చోడే బాలసుబ్రమణ్యం కళాశాల ప్రిన్సిపల్ ఎ.రాజ్‌కృష్ణ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, మైనర్ బాలికల చట్టాల పై అవగాహన :ఎస్ఐ శుభ శేఖర్



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సైబర్ నేరాలు, మహిళాల,మైనర్ బాలికల చట్టాలను గురించి అవగాహన కార్యక్రమాన్ని ఎస్ ఐ శుభ శేఖర్ నిర్వహించినారు.ఈ సందర్భంగా ఎస్ఐ శుభ శేఖర్ విద్యార్థులతో మాట్లాడుతూ సైబర్ నేరాలు, మహిళల, మైనర్ బాలికల చట్టాలను గురించి వివరించారు. మాదక ద్రవ్యాలను వినియోగిం చిన, కలిగివున్న విక్రయించిన, రవాణా చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఫేస్బుక్, ట్విట్టర్ వంటి సోషల్ నెట్వర్క్‌ను, జీ మెయిల్ను అవసరం మేరకు వాడాలని, ఫొటోలు, వ్యక్తిగత సమాచారం పోస్ట్ చేయవద్దని పోలీసులు సూచిస్తున్నారు. ఇంటర్నెట్ సమాచార సేకరణకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు.సోషల్ మీడియా మధ్యమలలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని, సోషల్ మీడియా మాధ్యమాలలో%శ్రీ% వచ్చిన లింకులను గాని,మెసేజ్ లను గాని, యాప్ ను గాని తెలియని వారు పంపించిన వాటిని వి ఓపెన్ చేస్తే మీ గోప్యమైనటువంటి సమాచారం తస్కరిస్తారని తెలిపారు.బ్యాంక్ అధికారులు ఇవన్నీ లేదా ఇతర అధికారులు మని చెప్పి మీ ఓ.టీ.పీని అడిగిన ఎడల మీరు అధికారులు వివరాలను తెలుసుకున్న తర్వాత మాత్రమే తెలియచేయాలని, లేకపోతే ఓటీపీ చెప్పిన వెంటనే మీ బ్యాంకు లోను ఉన్న అమౌంట్ లు సైబర్ నేరగాళ్లు దొంగిలిస్తారని,మీ చుట్టూ ప్రక్కల జరిగే అన్యాయలను గురించి లేదా అసాంఘిక కార్యకలాపాలను గురించి దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ను‌గాని లేదా డయల్ 112 తెలియజేసిన యెడల సమాచారం అందించాలని,వారి వివరాలను గోప్యముగా ఉంచుతామని ఎస్ ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 30,34 బూత్‌లలో సుపరిపాలన తొలి అడుగు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 34, 30 బూత్‌లలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రతి ఇంటికీ తిరుగుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశాలు, ప్రజల సమస్యలు, అవి పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఆయన నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమానికి సమతుల్యతతో కూడిన పాలన అందుబాటులోకి వస్తోందని చెప్పారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం, ఉచిత విద్యుత్, పింఛన్లు, అమ్మ ఒడి తరహా పథకాలు, విద్యుత్, నీటి పారుదల రంగాల్లో పెట్టుబడులు వంటి అంశాలపై ప్రజలకు వివరించారు.నారా లోకేష్ యువత భవిష్యత్తుపై దృష్టి సారించి విద్య, ఉద్యోగాలు, టెక్నాలజీ శిక్షణ, ఇనోవేషన్, స్టార్టప్‌లు, గ్లోబల్ యూత్ సమ్మిట్‌లు వంటి కార్యక్రమాల ద్వారా యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని తెలిపారు.

ఆయన తీసుకువచ్చిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, డిజిటల్ స్కాలర్‌షిప్‌లు, జాబ్ మేళాలు లక్షలాది మందికి ప్రయోజనం చేకూర్చాయని రామరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ మాజీ ఏఎంసి చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, 34బూత్ కన్వీనర్ తెన్నేటి శారద, 30బూత్ కన్వీనర్ తమిరి వీర రాఘవచార్యులు, శంకు భాస్కర్ నాయుడు, మేక మధుసూదన్ రావు, షేక్ హుస్సేన్, మేక ఈశ్వర్,గళ్ళ బాబ్జీ, దొంగ పద్మారావు, మల్లాడి మూర్తి, మావూరి ఆనంద్ కుమార్, యలమంచిలి విజయ్, వైదని సత్యన్నారాయణ, నాగిడి రాంబాబు, షేక్ మహబూబ్,రామకృష్ణ, కొల్లాటి శివ కృష్ణ, కొల్లాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది - ప్రభుత్వ విప్ నాయకర్



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. మొగల్తూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, విద్యుత్, రోడ్లు, వైద్య సేవలు, ప్రభుత్వ పాఠశాలలు తదితర వాటిని అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నాం న్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు , జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ద్వారా తొలగనున్న ఆర్థిక అసమానతలు





**ఉండి,మేజర్‌న్యూస్:** సమాజంలో విద్య, వైద్యం రెండు అతి కీలక మైనవని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు లయన్ డాక్టర్ గాదిరాజు రంగరాజు, పెన్మెత్స రంగప్రసాదరాజు అన్నారు. గురువారం ఉండిమండలం కోలమూరు గ్రామంలో హైస్కూల్ విద్యార్థులకు దాతలు గంధ్రాజు రాజేష్ వర్మ, పాము రవికుమార్ ఆర్థిక సౌజన్యంతో 54 మంది విద్యార్థులకు బస్ పాస్ లు ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ అధ్యక్ష వహించారు. దాత పాము రవికుమార్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ లా విద్య ప్రాముఖ్యత విద్యార్థులు తెలుసు కోవాలి అన్నారు. క్లబ్ అడ్మినిస్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు, కన్నెగంటి రూత్ కళ, ముదునూరి శివరామరాజు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కూనపరాజు రామచంద్రరాజు, సత్తి బ్రహ్మారెడ్డి, గొట్టుముక్కల రాము,భూపతి రాజుహరనాధ రాజు, గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు,పూసపాటి వెంకటరమరాజు,విజయ్, సతీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన విప్ నాయకర్



నర్సాపురం,మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన పట్టణము లోని వై.ఎన్.కాలేజీలో నిర్వహించనున్న జాబ్ మేళా పోస్టర్‌ను గురువారంజనసేన పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆవిష్కరించి మాట్లాడుతూ, "వై.ఎన్. కళాశాలలో నిర్వహించనున్న జాబ్ మేళా యువతకు మంచి ఉపాధి అవకాశాలను కల్పించనుందని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రైవేట్ సంస్థలు కలిసి యువత భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రయత్నంలో ఇది ఒక మంచి అడుగు" అని పేర్కొన్నారు.జాబ్ మేళాలో పలు ప్రముఖ సంస్థలు పాల్గొననున్నాయని, డిగ్రీ, టెక్నికల్ అర్హత కలిగిన అభ్యర్థులు తప్పకుండా హాజరై ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వై.ఎన్. కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కనకారావు, అధ్యాపక వర్గం, జనసేన, తెలుగుదేశం, భాజపా నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డిఎన్ఆర్‌తో ఏలూరు నేతల సమావేశం



కైకలూరు/ఏలూరు, మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వర రావు ని ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ మామిళ్ళపల్లి జయ ప్రకాష్(జెపి) కైకలూరులో గురువారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరు నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల గురించి, ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత గురించి చర్చించారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో జరుగుతున్న అలసత్వం గురించి, భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో ఏలూరు నగర అధ్యక్షులు గుడిదేశి శ్రీనివాస్ , రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్ బాబు , జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నెరుసు చిరంజీవి ,జిల్లా అధికార ప్రతినిధి జాన్ గుర్నాథ్ ,నగర బీసీ సెల్ అధ్యక్షులు కిలాడి దుర్గారావు , దాసరి రమేష్,రాష్ట్ర వాణిజ్య సెల్ ప్రధాన కార్యదర్శి జిఎంఆర్, యూత్ నాయకులు దాలి వెంకటేష్ ,బసవ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డిఈఓ హామీతో దీక్షలు విరమణ



– నాలుగు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ

**– ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయకుంటే పోరాటం ఉధృతం**

కుక్కునూరు,మేజర్ న్యూస్ : జిల్లా విద్యాశాఖాధికారి హామీతో ఉపాధ్యాయులు భర్తీ కోసం జరుగుతున్న రిలే దీక్షలు గురువారం విరమణ అయ్యాయి. మండలంలోని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల స్థానాలను భర్తీ చేయాలని రెండు రోజులుగా ఎస్.ఎఫ్.ఐ,సీపీఎం,సీపీఐ,కాంగ్రెస్, సీపీఐ ఎమ్.ఎల్ మాస్ లైన్, వైసీపీ, సిఐటియు,ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలను ఏ.ఎమ్.ఓ శ్రీనివాసరావు నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు. ఈ సందర్భంగా పార్టీ,ప్రజా సంఘాలు నాయకులు మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయులు కొరత వలన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం దీక్ష శిబిరం వద్దకు ఏ.ఎమ్.ఓ శ్రీనివాసరావు వచ్చి దీక్ష శిబిరంలో ఉన్న నాయకులతో జిల్లా విద్యాధికారితో ఫోన్లో మాట్లాడించారు. నాలుగు రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని,డిప్యుటేషన్ పద్ధతికి సంబంధించి ఇప్పటికే పనులు మొదలు పెట్టమని, డైరెక్టర్ గారితో మాట్లాడి విద్య వాలంటీర్లను నియమించే పని చేస్తామని హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించారు. ఈ దీక్షల్లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సీపీఐ మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వడ్డే రఘు, వైసీపీ నియోజకవర్గ నాయకులు మల్లెల చంటి నాయుడు,సిఐటియు మండల కార్యదర్శి యర్రం సాయికిరణ్,సీపీఎం మండల కార్యదర్శి భయ్యాన శ్రీను,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జి రాజులు, నాయకులు వీరయ్య,వైసీపీ మండల ఉపాధ్యక్షులు రాయి సత్యనారాయణ,సీపీఐ ఎమ్.ఎల్ పార్టీ మండల నాయకులు కల్లయ్య,గిరిజన సంఘం నాయకులు పట్ల లక్ష్మయ్య,సీపీఎం నాయకులు మేడిపల్లి బాబు,పులదాసు రమేష్,షేక్ వలిపాషా,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భవ్య భీమవరం పనులు ఆగస్టు 15కి పూర్తి చేయాలి

**– దాతలు,అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి సూచన**



భీమవరం,మేజర్ న్యూస్ : కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భవ్య భీమవరం అభివృద్ధి పనులపై గురువారం దాతలు, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే పనులు ప్రారంభించి ఆరు నెలలు దాటిందని, వచ్చే ఆగస్టు 15 నాటికి పనులను పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. భీమవరం పాత బస్టాండ్ పనులపై సమీక్షిస్తూ ఇంకా ఏమేమి పనులు పూర్తి చేయవలసి ఉందని ఆరా తీశారు. అలాగే హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆదిత్య పార్క్ పనులను ఆగస్టు 15 నాటికి పూర్తిచేసి జిల్లా ఇన్చార్జి మంత్రి,జిల్లా మంత్రులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేయనున్నట్లు సూత్రప్రాయంగా తెలిపారు.

**– ప్లాస్టిక్ నిషేధించలేరా ? సురక్షితమైన మంచినీటి అందించలేరా ? –**

ప్లాస్టిక్ నిషేధాన్ని ఆరు నెలల క్రితమే ప్రారంభించిన ఇంకా ఎందుకు కట్టుదిట్టం చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. గుర్తు చేసినప్పుడు తనిఖీలు చేసి హడావిడి చేయడం కాదని, ఇది నిరంతర ప్రక్రియలా కొనసాగాలన్నారు.ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్లు కనిపిస్తే సంబంధిత శానిటరీ సెక్రటరీలపై చర్యలు తప్పవన్నారు.

**– పింక్ టాయిలెట్స్ నిర్మాణాల అలసత్వంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం –**

మహిళలు, గర్భవతులు, పాలిచ్చే తల్లులు,యువతుల కోసం ప్రతి పట్టణంలో చేపట్టాల్సిన పింక్ టాయిలెట్ నిర్మాణంలో అవరోధాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్, ఎంపిహెచ్ఓ, ఆర్డిఓలు దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. ఇప్పటికే తణుకు బస్టాండ్ నందు శంకుస్థాపన చేసిన పింక్ టాయిలెట్ నిర్మాణానికి వివిధ సాకులు చూపిస్తున్న ఆర్టీసీ ఆర్ఎంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ప్రజా ప్రయోజనాలలో భాగంగా ముఖ్యంగా మహిళల కోసం పింక్ టాయిలెట్ల నిర్మాణాన్ని చేపడితే ఎందుకు వివిధ కారణాలను సాకుగా చూపిస్తున్నారని,పింక్ టాయిలెట్ల నిర్మాణం వలన ఎవరికి ఇబ్బంది అని, బస్టాండ్‌కు వచ్చి వెళ్లే మహిళ ప్రయాణికులకు ఇది అవసరం కాదా అని గట్టిగా నిలదీశారు. ఉచితంగా నిర్మించి ఇస్తామంటే ఏవేవో సాకులు చెప్తున్నారన్నారు. భీమవరం బస్టాండ్ సమీపంలో ఇప్పటికే గుర్తించిన స్థలంలో పింకు టాయిలెట్ నిర్మాణాలకి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశం ఉందని, పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా పని చేయాలన్నారు. త్రాగునీటి పైప్ లైన్ లు లీకేజీలు అరికట్టి సురక్షితమైన త్రాగునీటిని అందించాలని, తాగునీటి సరఫరాపై ఫిర్యాదులు రాకూడదన్నారు.

**– అనుమతి లేని బ్యానర్స్, హోర్డింగ్స్ వెంటనే తొలగించాలి –**

పట్టణ అందం కనిపించనంతగా ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేసిన బ్యానర్లను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇది ప్రతిరోజు చేయవలసిన కార్యక్రమంగా సూచించారు. అలాగే మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ట్రాఫిక్‌ని క్రమబద్ధీకరించేలాగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారి టి.త్రినాధరావు, మున్సిపల్ డిఇఇలు,ఏఇలు, టిపిఓ,టౌన్ సర్వేయర్, ఆర్ అండ్ బి అధికారి, వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన దాతలు, తదితరులు పాల్గొన్నారు.

## విస్సాకోడేరు,పెన్నాడ అగ్రహారం,శృంగ వృక్షం గ్రామ రైతుల అభ్యంతరాలు పరిష్కారం

**– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



భీమవరం,మేజర్‌న్యూస్ : జాతీయ రహదారి 165 నిర్మాణంలో భాగంగా పాలకోడేరు మండలం విస్సాకోడేరు,పెన్నాడ అగ్రహారం, శృంగ వృక్షం గ్రామ రైతులు లేవనెత్తిన అభ్యంతరాలపై గురువారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జాతీయ రహదారులఅధికారుల సమక్షంలో విచారణ చేపట్టడం జరిగింది. భూసేకరణపై జూన్ 14న అభ్యంతరాలు గడువు ముగియడంతో, పాలకోడేరు మండలం విస్సకోడేరు, పెన్నాడా అగ్రహారం, శృంగ వృక్షం గ్రామ రైతులు లేవనెత్తిన 6 అభ్యంతరాలపై ఈరోజు విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా రైతులు రోడ్డు అలైన్మెంట్, తమ భూమికి లభించే నష్టపరిహారం చెల్లింపు తదితర విషయాలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. తమ భూములను ప్రభుత్వానికి అప్పగించడానికి ఎటువంటి అభ్యంతరాలు లేవని కాకపోతే తాము నష్టపోకుండా హెచ్చు మొత్తములో న్యాయమైన నష్టపరిహారం సాధ్యమైనంత త్వరగా ఇప్పించాలని జాయింట్ కలెక్టరును రైతులు కోరారు. అలైన్మెంట్ ఏ సర్వే నెంబర్ నుండి వెళ్తుంది అనే వివరాలను రైతులు కోరగా,త్వరలో క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను అందజేస్తామని తెలిపారు.గోరగనమూడి గ్రామం నుండి రైతులు ఎటువంటి అభ్యంతరాలు లేవనెత్తలేదు. ఈ విచారణలో ఎన్.హెచ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి ఎన్ శ్రీనివాస్ రావు, పాలకోడేరు తహసీల్దార్ ఎన్.బి.విజయలక్ష్మి, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ సి హెచ్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జానంపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

పెదవేగి,మేజర్ న్యూస్ :పెదవేగి మండలం విజయరాయి సెక్షన్ జానంపేట సబ్ స్టేషన్ మెయింటినెన్స్ కారణంగా సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న జానంపేట,జగన్నాధపురం,సింగవరం, ముత్తన వేడు ,గ్రామాలకు ఈనెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 8గం టల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## డిప్పకాయలపాడు గ్రామ అభివృద్ధే లక్ష్యం



కొయ్యలగూడెం రూరల్ మేజర్ న్యూస్ : గ్రామంలో పారిశుద్యం పై ప్రత్యేక దృష్టి సారించామని సర్పంచ్ శాంతకుమారి అన్నారు . ఈ సందర్భంగా కొయ్యలగూడెం మండలం డిప్పకాయలపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సీసీ డ్రైనేజీ,కచ్చ డ్రైనేజీలలో ఉన్న చెత్తాచెదారం పూడికతీత చేస్తున్న పనులను ఆమె గురువారం దగ్గరుండి పర్యవేక్షిస్తున్న సర్పంచ్. గ్రామంలో డ్రైనేజీలో పేరుకు పోయిన వ్యర్థాలను పంచాయతీ నిధులతో,15 ఫైనాన్స్ ఆర్థిక సంఘం నిధులు తో పూడిక తీత పనులను చేపట్టామని వర్షాకాలం వచ్చిందంటే డ్రైనేజీలో వ్యర్థాలు ఉండడంతో వర్షం నీరు రోడ్లపై ఇళ్లల్లో ఉంటుందని, తద్వారా దోమల వ్యాప్తి చెందుతున్నాయని, ప్రజలకు రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున, పంచాయతీ పరిధిలో ఉన్న గొల్లగూడెం, ఎస్సీ కాలనీ , మెయిన్ రోడ్డు హై స్కూల్ వద్ద నుండి చర్చ్ వరకు, అన్ని సీసీ డ్రైనేజీలలో పూడిక తీత పనులు చేపట్టామని పంచాయతీ కార్యదర్శి అనిల్ తెలిపారు.

# లీజు డబ్బులు ఎగ్గొట్టిన అక్రమార్కుల నుంచి తిరిగి డబ్బులు వసూళ్ళు




– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** ఫారెస్ట్ నిబంధనల పేరుతో కొల్లేరు ప్రజలను అధికారులు ఇబ్బంది పెట్టడం సరికాదని, కొల్లేరు ప్రజలకు అన్ని విధాల అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుంది అని, కొల్లేరు గ్రామాల్లో అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్ల మరమ్మతులు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలియజేశారు. అదేవిధంగా గత వైసీపీ ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అజమాయిషీలు చలాయించి కొల్లేరు ప్రజలను మోసం చేసి లీజు డబ్బులు ఎగ్గొట్టిన అక్రమార్కుల నుంచి తిరిగి డబ్బులు జమ కట్టేలాగా చర్యలు చేపట్టి కొల్లేరు ప్రజలకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే చింతమనేని లంక గ్రామాల ప్రజలకు భరోసా ఇచ్చారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏలూరు రూరల్ మండలంలోని గుడివాకలంక,ప్రతి కోళ్ల లంక పైడి చింతపాడు, కొక్కిరాయలంక గ్రామాల్లో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన ప్రజలకు వివరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్

## శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.13,31,554లు



పాలకొల్లు,మేజర్ న్యూస్: శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు హుండీలు 3 నెలల 28 రోజులకు తెరచి లెక్కించగా రూ.13లక్షల31వేల 554లు వచ్చినవి. ఈ హుండీలలో వెంకటేశ్వరావు సేవ వొలేంటీర్స్, భాగ్యలక్ష్మి సేవ గ్రూప్ వారు సుమారు 80 మంది హౌండి లలో పాల్గొన్నారు. ఈ హుండీలలో పశ్చిమ గోదావరి దేవాదాయ శాఖ తనిఖీ దారు. వర్ధినిడి వెంకటేశ్వరావు. రెవెన్యూ సిబ్బంది.పాలకొల్లు పోలీసువారు,బ్యాంకు అఫ్ ఇండియా స్టాఫ్.ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముచ్చర్ల శ్రీనివాసరావు,ఆలయ సూపరింటెండెంట్ పి. వాసు,సీనియర్ అసిస్టెంట్ బి.గాంధి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వేగివాడ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి మండలం పెదవేగి సెక్షన్ వేగివాడ సబ్ స్టేషన్ పరిధిలోఉన్న 11కేవీ కే కన్నాపురం,11కేవీ సీసీ పూడి ఫీడర్ల పరిధిలో గల గ్రామాలూ కే కన్నాపురం , బెత్తవారం గ్రామంలో చెట్లు నరకుట,132 కేవీ పెదవేగి నుండి 33 కేవీ కవ్వగుంట వెళ్లే లైన్లో గల కవ్వగుంట ,జగన్నాధపురం,వెంకట కృష్ణాపురం, గార్లమడుగు , వంగూరు లక్ష్మీపురం గ్రామంలో చెట్లు నరుకుట కారణంగా ఈనెల 18వ తేది శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదలచేయబడునని తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.కనుక వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## యనమదుర్రు కాలువలో యువకుడి మృతదేహం కలకలం



**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం బైపాస్ రోడ్ సమీపంలోని యనమదుర్రు కాలువలో గురువారం మృతదేహం కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. కాలువలో కిక్కీసలో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని ఫైర్ సిబ్బంది ముమ్మర శ్రమతో వెలికి తీశారు.పోలీసుల ప్రకారం,మృతుడు ఓలేటి భవాని (28)గా గుర్తించారు. మంగళవారం యనమదుర్రు బ్రిడ్జి మీద నుంచి ఆయన కాలువలో దూకినట్లు తెలుస్తోంది.

భవానికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.సంఘటనపై ఎస్సై రహమాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భవాని మృతి వెనుక గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు తదుపరి విచారణ చేపట్టారు.

# సీతంపేట రైతులకు తీరిన సాగునీటి కష్టాలు




– రూ. 77 లక్షలతో నిర్మించిన సైఫన్, స్లూయిజ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని

**దెందులూరు,మేజర్న్యూస్ :** గోదావరి జలాలకు పసుపు కుంకుమ సమర్పించి జలహారతి అందించి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేయటంతో పాటు గ్రామాల్లోని రైతులకు కూడా సాగు నీరు అందించడంలో ఉన్న సమస్యలను అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. అందులో భాగంగానే టైలెండ్లో ఉన్న సీతంపేట గ్రామానికి అటు పోలవరం రైట్ మెన్ కెనాల్ నుంచి కొప్పుల వారి గూడెం అవుట్ లెట్ ద్వారా గోదావరి జలాలను అందించడంతోపాటు కృష్ణా జలాలు సైతం విడుదల చేసే విధంగా సైఫన్ను నిర్మించి తద్వారా స్లోయిజ్ ద్వారా నీటి విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టామని, ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దెందులూరు నియోజకవర్గ రైతులు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజక వర్గకూటమి నాయకులు నీటి సంఘాల అధ్యక్షులు,జల వనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ వరప్రసాద్ను పరామర్శించిన సిపిఐ నాయకులు



ఏలూరు,మేజర్ న్యూస్: ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ వరప్రసాదను సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు,జిల్లా నాయకులు పి.కిషోర్ పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వరప్రసాద్ త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంతో విధి నిర్వహణలో పాల్గొనాలని ఆకాంక్షించారు.

## క్రిస్టియన్ జేపీసీ కమిటీ అధ్యక్షులుగా ఎజ్రా శాస్త్రి ఏకగ్రీవం




**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** క్రిస్టియన్ జేపీసీ పోలవరం నియోజకవర్గకమిటీ నూతన అధ్యక్షులుగా బ్రదర్ బరగడ ఎజ్రా శాస్త్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జీలుగుమిల్లిలోని గ్రేస్ మందిర్ లోపోలవరం నియోజకవర్గం ఏడు మండలాల పాస్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐక్య పాస్టర్ లందరూ ఏకగ్రీవంగా గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బరగడ ఎజ్రా శాస్త్రి ని నూతన అధ్యక్షులుగా, కార్యదర్శిగా నిరీక్షణ రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవఅధ్యక్షులుగా డా.ఎం దేవ సహాయం, రెవ.ఏ డానియల్, రెవ కే భరత్, చైర్మన్లుగా రెవ.సిహెచ్ స్టీఫెన్, డా.ఏ డేవిడ్ రాజు,కోశాధికారిగా రెవ.టి పాల్,జాయింట్ ట్రెజరర్ రెవ.బి జయరాజు,జాయింట్ సెక్రెటరీ రెవ.టి జాన్ విల్సన్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు బ్రదర్ బరగడ ఎజ్రాశాస్త్రి, నిరీక్షణరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్రిష్టియన్లపై దేశవ్యాప్తంగా దాడులు జరగడం విచారకరమన్నారు. విభిన్న మతాలు జాతులు వర్ణాలు కలిగిన భారతదేశంలో మత సామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అన్ని మతాలకు ఉంటుందని గుర్తు చేశారు. నియోజకవర్గ పాస్టర్లు,విశ్వాసులు జీసస్ చూపిన ప్రేమ మార్గంలో ప్రయాణిస్తూ ఆదర్శంగా ఉండాలని పిలుపు నిచ్చారు.

## అడ్డూ అదుపూ లేని మట్టి రవాణాతో రోడ్ అంతా చిత్తడి


– రాకపోకలకు అవరోధం – పట్టించుకోని యంత్రాంగం
– ఇదీ గుత్తులవారి పాలెం – మోగల్లు రహదారి




**పాలకోడేరు, మేజర్ న్యూస్:** అది పాలకోడేరు మండలంలోని మోగల్లు పంచాయతీ లో శివారు గ్రామం అయిన గుత్తుల వారి పాలెం. సుమారు మూడు వేల జనాభా వుంటుంది.అక్కడి నుండి సుమారు మూడు కిలోమీటర్లు దూరంలో వున్న మోగల్లు హై స్కూల్కు 50 మంది బాల బాలికలు ప్రతీ రోజూ చదువు కోవడానికి వెళ్తుంటారు.అయితే అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా మట్టి రవాణా జరుగుతోంది.ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు ట్రాక్టర్ల పై మట్టిని వేసి, నడుపుతున్నారు.ఆ సమయంలో పెద్ద పెద్ద మట్టి గడ్డలు రోడ్ పై పడిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.ఈ నేపథ్యంలో అప్పుడప్పుడూ కురుస్తున్న వర్షాలకు ప్రస్తుతం రహదారి అంతా చిత్తడి చిత్తడిగా మారింది.దాంతో మోటార్ బైక్లు ప్రమాదాలకు గురవుతు న్నాయి. విద్యార్థులు సైకిళ్ల పై వెళ్ళడానికి నానా కష్టాలు పడుతు న్నారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దుస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ఇలా వుండగా శివారు గ్రామాల గురించి స్థానిక పంచాయతీలు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.

# తల్లికి వందనం సొమ్ము పాత బకాయిలకు మినహాయించొద్దు

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశం**



**భీమవరం,మేజర్న్యూస్ :** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి తల్లికి వందనం పథకంపై జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులతో గురువారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందన పథకం విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు తమ వంతు సహకారం అందించాలన్నారు. ప్రభుత్వం అర్హులైన తల్లుల బ్యాంకు ఖాతాలకు ప్రతి విద్యార్థికి 13,000 రూపాయలు చొప్పున బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. సంబంధిత సొమ్ము పాఠశాలల, కళాశాలల విద్యార్థుల ఫీజు చెల్లింపులకు మాత్రమే వినియోగించుకోవలసి ఉందన్నారు.

తల్లులకు ఎవరికైనాబ్యాంకులలో వ్యక్తిగత రుణాలు ఉన్నట్లయితే సంబంధిత రుణాల వాయిదా చెల్లింపులకు తల్లికివందనం సొమ్ము నుండి మినహాయించు కోకూడదు అన్నారు. సంబంధిత సమాచారాన్ని తమ బ్యాంకు ఉపశాఖలకుబ్యాంకర్లు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమనే ఆశయ సాధనకు తల్లికి వందనం పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఈగూగుల్ మీ మీట్లో ఎల్.డి.ఎం నాగేంద్ర ప్రసాద్, జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేటుబ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పి చైర్ పర్సన్ పద్మశ్రీ





**కాళ్ళ,మేజర్ న్యూస్ :** మండలంలోని కళ్ళకూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, బోధనా ప్రమాణాలు,ప్రతి శుక్రవారం నిర్వహించే ఆరోగ్య శిబిరాలపై నమోదు చేసే రిజిస్టర్లు తదితర అంశాలను విపులంగా పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ,పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యారంగ అభివృద్ధి కోసం అవసరమైన సూచనలు అధికారులకు అందించారు.

# ఉపసభాపతికి శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు



**ఉండి,మేజర్ న్యూస్ :** విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశం ఉండి నియోజకవర్గానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణమరాజుకు ఉండి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బురిడి సురేష్ బాబు కొక్కిరిగడ్డ ఇస్రాయిల్ బాబు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తూ ఉండి నియోజకవర్గ ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుతూ నిరంతరం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా నాయకుడిగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఉపసభాపతి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఉండి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రావడం ఉండే నియోజకవర్గ ప్రజల అదృష్టమని వారు కొనియాడారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేనప్పటికీ స్నేహితులను బంధుమిత్రులను కలుపుకొని ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని వారన్నారు. అధికారమనేది అలంకారప్రాయం కాకుండా అధికారం అంటే బాధ్యత అని రఘురామ కృష్ణంరాజు నిరూపించారని వారన్నారు.

## చిన్న వెంకన్న హుండీ ద్వారా రూ.3కోట్ల 82లక్షల 31వేల 619 ఆదాయం





**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న హుండీ లెక్కింపు గురు వారం ఉదయం ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో దేవాలయ కార్యని ర్వాహణాధికారి ఎన్వీ సత్యనా రాయణ మూర్తి ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. గడచిన 30 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపులో శ్రీ వారికి నగదు రూపేణ రూ 2కోటి 82లక్షల 31వేల 619లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ మూర్తి తెలి పారు. అలాగే భక్తులు సమర్పించిన కానుకల రూపేనా 202 గ్రాముల బంగారం,5-546 కేజీల వెండి లభించినట్లు ఈ ఓ పేర్కొన్నారు. పాత నోట్లు 500(15),2000(14), అలాగే 19 విదేశీ కరెన్సీ సైతం హుండీలో ద్వారా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో అన్ని విభా గాల సూపరింటెండెంట్లు,ఆలయ సిబ్బంది, భక్తులు,సేవకులు, పాల్గొన్నారు.

# 14వ రోజుకు చేరిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 14వ రోజు ఏడవ డివిజన్ లో పాండురంగ థియేటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య హాజరయ్యారు. డివిజన్ ప్రజలు నాయకులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. సంవత్సరకాలం నుంచి జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే ప్రజలకు వివరిస్తూ కరపత్రం అందజేశారు. ప్రజలు చెప్పిన పలు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో బడేటి రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సర కాలం పరిపాలనలో ఇప్పటివరకు తిరిగిన అన్ని డివిజన్లో ఈ డివిజన్ ప్రజలు 98 శాతం మంది సంతృప్తికరంగా ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఏదైతే చెప్పిన డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయో వాటిని త్వరితగతిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వికలాంగురాలకు నాలుగు సంవత్సరాల నుంచి పెన్షన్ రావట్లేదు అన్నారో ఆవిడకు వెంటనే పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి ,నగర టౌన్ ప్రెసిడెంట్ చౌడే వెంకటరత్నం,మాజీ ఇడా చైర్మన్ బొద్దని శ్రీనివాస్, ఏడో డివిజన్ ఇంచార్జ్ రాజా మురళీకృష్ణ,కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎం ఆర్ పెద్దబాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం

**– ఎమ్మెల్యే,డిప్యూటీ స్పీకర్ కనుమూరి రామకృష్ణంరాజు**



**ఉండి,మేజర్న్యూస్ :** కలుషితమైన జలాలు తాగడం వలన క్యాన్సర్ వంటి భయంకరమైన రోగాలకు గురయ్యే పరిస్థితి ఉందని,దాని నుంచి విముక్తి పొందడానికి 100శాతం శుద్ధి చేసే జలాలను ప్రజలకు అందించి రోగాల బారి నుంచి కాపాడడానికి మైక్రో ఫిల్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే,డిప్యూటీ స్పీకర్ కనుమూరి రామకృష్ణంరాజు అన్నారు. ఉండి మండలం వాంద్రం గ్రామంలో కెనరా బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన 5 లక్షల రూపాయలు విలువ చేసే మైక్రో ఫిల్టర్లను గురువారం కనుమూరి రామకృష్ణంరాజు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పరిశ్రమల ద్వారా,ఆక్వా చెరువుల వలన కలుషితనీరు పంట కాలవలలోకి చేరి ప్రజలు రోగాలు బారిన పడుతున్నారని వాటి నుంచి విముక్తి పొందడానికి మైక్రో ఫిల్టర్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలోని డ్వాక్రా భవనం ప్రాంతంలో నిర్మించిన బీటీ రహదారిని, వాంద్రం పెదఅమిరం గ్రామాల మధ్య ఉన్న పంట కాలువ మీద దాతల సహకారంతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు, మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు,మండల సర్పంచ్ల ఛాంబర్ అధ్యక్షులు వాంద్రం గ్రామ సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ,జనసేన మండలఅధ్యక్షులు యడవిల్లి వెంకటేశ్వర రావు, క్లస్టర్ ఇంచార్జ్ గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ,కాగిత బుజ్జి, తోట శ్రీరాములు,మాజీ సర్పంచ్ రెడ్డిపల్లి సత్యనారాయణ, ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి, నాయకులు కందుల రాధా బలరామకృష్ణ శ్రీనివాస్,కరిమెరక సత్తిపండు, కర్రి శ్రీనివాస్, వర్రే సముద్ర మూర్తి, సందక నాగరాజు, యాడంగి ఏసు, వివిధ శాఖల అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా జక్కం శ్రీమన్నారాయణ



**నరసాపురం,మేజర్న్యూస్ :** నరసాపురం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ నియమితులయ్యారు. గురువారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం 66 మార్కెట్ యార్డుకు చైర్మన్లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇం తకాలం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిపై పలు ఊహాగానాలు వచ్చాయి. ఎట్టకేలకు ప్రభుత్వం ఊహలకు తెరదించింది. జక్కం శ్రీమన్నారాయణ ను నియమిస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.